క్లుప్తంగా

ఆటో బోల్తా.. ఏడుగురికి గాయాలు

ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల శివారులో ఆటో బోల్తా పడి ఏడుగురు గాయాలపాలైన ఘటన సోమవారం జరిగింది. చెన్నిపాడు నుంచి అలంపూర్ చౌరస్తాకు వెళ్తున్న క్రమంలో కలుగోట్ల శివారులో ఆటో బోల్తా పడడంతో ఆటో డ్రైవర్ సతీష్, పాసింజర్లు రవణమ్మ, జయమ్మ, మునేశ్వరి, పరుశరాముడు, కాల్బు, గర్భిణి ఉస్సేన్‌బీ గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో కర్నూల్ జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది మధు, హనక్ పేర్కొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ.. కేసు నమోదు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇరు వర్గాల మాటామాట పెరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకొని ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ మహేష్ సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు.. స్థానిక ఎస్సీ కాలనీలో ఎదురెదురు ఇళ్లలో ఉంటున్న రాధమ్మ, ఆమె భర్త విజయ్‌కుమార్, ఉషమ్మ, మనెమ్మ, సురేష్, అనిత, సుదమ్మలు మధ్య కరెంటు వైరు విషయంలో జరిగిన వాగ్వాదంలో ఒకరిపై మరొకరు దాడి చేసుకొని పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేయంగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి



కేటీదొడ్డి: అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని కొండాపురంలో సోమవారం రాత్రి రోడ్డు భద్రతా, ట్రాఫిక్, సైబర్ నేరాలపై ప్రజలకు కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కేశవరావు, కానిస్టేబుల్ రాధమ్మ, కళా బృందం సభ్యులు కృష్ణ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి కోతలు



ధరూరు: మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధానంగా బోరు బావులు, కాలువల కింద సాగు చేసుకున్న పంటలు దాదాపుగా కోతదశకు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా పంట సాగు చేసిన రైతులు గత రెండు వారాలుగా కోతలను ముమ్మరం చేశారు. మార్కెట్‌లో మొదటి పంటలకు మంచి గత పది రోజులుగా రాయచూర్ మార్కెట్‌కు ధాన్యం పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించకపోవడంతో పక్క రాష్ట్రాల్లో ధాన్యం విక్రయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కొనుగోళ్ల కేంద్రాలు ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

దరఖాస్తులకు ముగిసిన గడువు



మానవపాడు: రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ముగిసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. సోమవారం సెలవు దినంలో కూడా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 525 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసానికి యువత అధిక సంఖ్యలో దరఖాస్తులు చేస్తున్నారు. సోమవారం జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో 605కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు భాస్కర్ పేర్కొన్నారు.

ముగిసిన పరకామణి సేవ

శాంతినగర్: స్వర్ణగిరి ఆలయంలో గత 11 రోజుల క్రితం చేపట్టిన సేవలు సోమవారంతో ముగిసినట్లు శ్రీవారి సేవకులు గాయిత్రి శ్రీనివాసులు తెలిపారు. స్వర్ణగిరి ఆలయం ఆహ్వానం మేరకు గత పది రోజుల క్రితం పరకామణి సేవకు 11 మంది శాంతినగర్ నుంచి సేవకులు వెళ్లారు. సేవలో పాల్గొన్న వారికి ఆలయ చైర్మన్ రామారావు స్వామివారి ప్రత్యేక దర్శనంతోపాటు కండువా, ప్రసాదం ఇచ్చి పంపినట్లు ఆయన పేర్కొన్నారు.



గద్వాలలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గద్వాలలో నివాళులర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత



అలంపూర్‌లో మాట్లాడుతున్న ఆదర్శ యువజన సంఘం నాయకులు



ఉండవెల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

సాక్షి నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం అందరికి ఆదర్శమని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్‌లు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలను నాయకులు ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు హనుమంతు నాయుడు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి జిల్లా కన్వీనర్ రంజిత్‌కుమార్ అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అంబేడ్కర్ లాంటి మహనీయులను నిత్యం స్మరించుకోవాలని, వారు కలలుకన్న నవభారతాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఆదర్శ యువజన సంఘం సభ్యులు కేక్ కట్ చేసి సంబురాలు న్విహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రేపల్లె దేవదాసు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆయన రాంబాబు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు హరీష్ బాబు, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, ఎంఈఓ అశోక్ కుమార్, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఎస్‌ఐ చంద్రకాంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



అయిజలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గద్వాలలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధరూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మల్దకల్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



శాంతినగర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో నాయకులు



గద్వాలలో నివాళులర్పిస్తున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



ఇటిక్యాలలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గట్టులో అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు



కేటీదొడ్డిలో నివాళులర్పించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు

మహనీయులను నిత్యం స్మరించుకోవాలి

అలంపూర్: బడుగు బలహీన వర్గాలకు సేవలందించిన మహనీయుల జీవితాలు మనందరికి ఆదర్శమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మండలోని సుల్తానపురంలో రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, బాబసాహేబ్ విగ్రహాలను ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహనీయుల భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సుల్తానాపురంలో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

హక్కుల కోసం అలుపెరగని పోరాటం

అయిజ: విద్యార్థుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన నాయకులు కామ్రేడ్ జార్జిరెడ్డి అని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో సోమవారం కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ పాష మాట్లాడారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జార్జిరెడ్డి విద్యార్థి నాయకుడిగా ఎదిగాడని, సామాజిక న్యాయం, విద్యార్థులు, దళితుల, గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్పనాయకుడని కొనియడారు. ఆయన పోరాటం ఎంతో మందికి ప్రేరణగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తిరుమల్, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జార్జిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

రైతులకు ఐదెకరాల భూమి కేటాయించాలి

మల్దకల్: వ్యవసాయంపై ఆధారపడి జీవించే భూమి లేని నిరుపేద రైతులకు ప్రభుత్వం ఐదెకరాల భూమి కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రూ.5000 ఫింఛన్ అందజేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, సమాజంలో లింగ వివక్ష లేకుండా స్త్రీపురుషులను సమానంగా చూడాలన్నారు. భూమిలేని రైతులకు రైతుబీమా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు, సుబ్బారావు, అమృత్, ప్రవీణ్, వెంకటన్న, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పద్మ

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

మానవపాడు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో పాటు పరికరాలు ఏర్పాటు చేసింది. అధికారుల నిర్లక్ష్యంతో ప్రాంగణాలతో పాటు పరికరాలు కూడా నిరుపయోగంగా మారాయి. మండలంలోని కలుకుంట్లలో క్రీడాప్రాంగణం పేరుకు మాత్రమే ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రాంగణం మొత్తం పిచ్చిమొక్కలు, రాళ్లురప్పలతో దర్శనమిస్తుంది. గ్రామాలకు దూరంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో యువత ఆసక్తి చూపడం లేదు. సంబంధిత అధికారులు చొరవ చూపి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



అమరవాయిలో నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

బీటీ రోడ్డు వేయండి సారూ..

- కంకరమయంగా రామాపురం- వల్లూరు రోడ్డు
- ఏళ్ల తరబడి ప్రజల ఎదురుచూపులు
- గుంతలతో ప్రయాణికుల అవస్థలు
- బీటీ రోడ్డు వేయాలంటున్న ప్రయాణికులు

శాంతినగర్: గుంతలపడి కంకరమయంగా మారిన రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం- వల్లూరుకు దశాబ్దం క్రితం వేసిన మట్టిరోడ్డే దిక్కయింది. అది కూడా గుంతలపడి కంకర మయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అంతేగాక రహదారిలో రెండు చోట్లకున్న వాగులను వానాకాలంలో దాటడానికి కూడా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. గుంతలమయమైన రోడ్డులో ట్రాక్టర్లు తప్ప వేరే వాహనాలు వెళ్లలేని పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు.



గుంతలమయంగా వల్లూరు రోడ్డు

హైవేకు అనుసంధాన రోడ్డు

వడ్డేపల్లి, రాజోళి మండలాల ప్రజలతోపాటు ఆంధ్రప్రదేష్ రాష్ట్రానికి చెందిన వాహనదారులు ఈ రహదారి గుండా జాతీయరహదారికి చేరుకుంటారు. రామాపురం నుంచి వల్లూరు 7 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో మానవపాడు మండలం కలుకుంట్ల మీదుగా అదనంగా పది కిలోమీటర్లు ప్రయాణించి జాతీయ రహదారి- 44 చేరుకోవాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.



వాగు వద్ద ప్రమాదభరితంగా రామాపురం రోడ్డు

వాగులు దాటలేని పరిస్థితి

రామాపురం నుంచి వల్లూరుకు వెళ్లే రహదారిలో రెండు చోట్ల పెద్ద వాగులు ఉన్నాయి. ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహంతో వానాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంటాయి. దీంతో వల్లూరు రోడ్డుకు ఉన్న పొలాలకు కూలీలు, రైతులు వెళ్లలేని పరిస్థితులున్నాయి. పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చుకోలేక అవస్థలు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలమయమైన రోడ్డులో ఆటోలు, కార్లలో ప్రయాణించలేక రామాపురం నుంచి శాంతినగర్-కలుకుంట్ల-మానవపాడు స్టేజి మీదుగా నేషనల్ హైవే చేరుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి అధ్వాన్నంగా ఉన్న రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



కంకరమయంగా వల్లూరు రోడ్డు

సొంత ఖర్చులతో మరమ్మతు



రామాపురం నుంచి వల్లూరు వరకు బీటీ రోడ్డు వేయాలని ప్రజాప్రతినిధులను ఎన్నోమార్లు కోరాం. గతంలో మోకాళ్ల లోతు గుంతలు పడటంతో రైతులందరం కలిసి సొంత నిధులతో మట్టితో గుంతలు పూడ్చాం.

\- శంకర్, రామాపురం

బైక్‌లపై కూడా వెళ్లలేని దుస్థితి



మా ఊరు నుంచి వల్లూరు మీదుగా నేషనల్ హైవేకు చేరుకునేందుకు దగ్గరగా ఉంటుంది. రోడ్డు బాగా లేనందున కలుకుంట్ల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. కనీసం బైక్‌లపై కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది.

\- చిన్నబీచుపల్లి, రామాపురం

నిధులు మంజూరు కాలేదు

రామాపురం- వల్లూరు రోడ్డుకు నిధులు మంజూరు కాలేదు. ఈ రహదారి అలంపూర్- మానవపాడు రెండు డివిజన్ల మధ్యన ఉంది. రెండు డివిజన్ల అధికారుల సమన్వయంతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాలి. నిధులు మంజూరైన వెంటనే రోడ్డుకు మరమ్మతు పనులు చేపడుతాం.

\-రెడ్డప్ప, డీఈ, పంచాయతీరాజ్ శాఖ